# బిజెపి మేయర్ అభ్యర్థి ప్రచార వాహనంపై దాడి




**ప్రజాపక్షం/మంచిర్యాల:** మంచిర్యాల మున్సిపల్ కారోపరేషన్ 57వ కార్పొరేటర్ అభ్యర్థి, పార్టీ మేయర్ అభ్యర్థి గాజుల ముఖేష్‌గౌడ్ ప్రచార వాహనంపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయడం కలకలం సృష్టిస్తోంది. బిజెపి అభ్యర్థి వాహనంపై దాడి చేసిన నేపథ్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేష్ గౌడ్ మంచిర్యాల డిసిపికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పార్టీ అభ్యర్థుల ప్రచారానికి అతరాయాలు కలిగిస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 58 డివిజన్లకు కార్పొరేటర్ పదవులకు అభ్యర్థులు పోటీ చేస్తున్నారని ప్రచారం నిమిత్తం తమ పార్టీ అభ్యర్థులు స్థానిక డివిజన్‌లలో శాంతియుతంగా ప్రచారానికి వెళ్ళినప్పటికి కాంగ్రెస్ నాయకుల ప్రోద్భలంతో క్రిమినల్ చరిత్ర ఉన్న స్థానికేతరులు తమ అభ్యర్థుల ప్రచారానికి అడుగడుగున అడ్డు పడుతు అభ్యర్థులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరి దౌర్జన్యాల విషయంపై స్థానిక పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. తమ మేయర్ అభ్యర్థి ముఖేష్‌గౌడ్‌కు రక్షణ కల్పించి త్వరలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 09 ఫిబ్రవరి, 2026 | పేజీలు :06


# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి**

**పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్**

**ఇన్‌చార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించి అధికారులు, సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తి చేశామని తెలిపారు.

**ప్రణాళిక ప్రకారం ముందుకు..**

మున్సిపల్ ఎన్నికల కోడ్ విడుదల అయిన వెంటనే ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పక్కా ప్రణాళిక ప్రకారం..అధికారులు సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించి, పూర్తి చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పక్కాగా చేసేలా ప్లాన్ రూపొందించారు. సిరిసిల్ల, వేములవాడ లోని సినారె కళామందిరాల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ అండ్ కౌంటింగ్ కేంద్రాల్లో ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. సిరిసిల్ల, వేములవాడలోని స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ చెక్ పోస్టులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పలుమార్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**పీపీటీ ద్వారా శిక్షణ**

ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అలాగే సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారు. సిరిసిల్ల, వేములవాడలోని మున్సిపల్ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి.. కావలసిన ఫారాలను అందుబాటులో ఉంచి ఓటు హక్కు వినియోగించుకునేలా సౌకర్యాలు కల్పించారు.



ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పరిశీలించి.. దివ్యాంగులకు ర్యాంపు, అధికారులు, సిబ్బందికి కనీస వసతులు కల్పించేలా ఆదేశాలు ఇచ్చారు.

**67 వార్డులు.. లక్ష 20వేలకు పైగా ఓటర్లు..**

జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు ఉన్నాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయి. మొత్తం కలిసి 67 వార్డులు ఉన్నాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేములవాడ మున్సిపల్ పరిధిలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 283 (సిరిసిల్ల 170, వేములవాడ 113) మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు ఉన్నారు.మొత్తం ఓటర్లు 40,877 మంది ఉన్నారు. రెండు మున్సిపాలిటీలో కలిపి 1,22,836 మొత్తం ఓటర్లు ఉన్నారు.

**ఎన్నికల అధికారులు..**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 12 కలిపి మొత్తం 27 మందికాగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో 12 కలిపి మొత్తం 27 మందిని నియమించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో కలిపి జోనల్ ఆఫీసర్స్ 21, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు 4, స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ లు 12 ఏర్పాటు చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు 140, వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులను 70 మందిని నియమించారు. రెండు మున్సిపాలిటీలలో కలిపి ఏపీఓలు మొత్తం 210 మందిని నియమించారు. ఓపీఓలు మొత్తం 630 మందిని నియామకం చేసారు.

**అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది కలిపి 400, వేములవాడ మున్సిపల్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది కలిపి 300.. మొత్తం 700 మందిని నియమించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు.

**ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా..**

ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుండి .. ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ కింద చూపిన ప్రత్యామ్నాయ ఫొటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఆధార్, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్‌పిఐ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(RGI) జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలి.

**ఓటు హక్కును వినియోగించుకోవాలి :** ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలి. మున్సిపల్ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి.

# అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

**మంత్రి బండి సంజయ్**

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మున్సిపాలిటీని బిజెపికి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా హాజరైన బండి సంజయ్ మాట్లాడారు. కేంద్రం నిధులతో స్మార్ట్ చొప్పదండిగా మారుస్తానని హామీ ఇచ్చారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి ఏమీ చేయలేదని, గత రెండేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. బిజెపిని గెలిపిస్తే తగురుమామిడి ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జిని తానే స్వయంగా తన నిధులతో నిర్మిస్తానని, అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లను, డ్రైనేజీలను పూర్తి చేస్తామన్నారు. మినీ ట్యాంకు బండ్, ప్రభుత్వ స్థలంలో క్రీడాభివృద్ధికి స్టేడియం నిర్మిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్, మున్సిపాలిటీ ఎన్నిక ఇంచార్జి సురభి నవీన్ రావు, మాజీ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ, మండల అధ్యక్షుడు మొగిలి మహేష్, సీనియర్ నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, గొల్ల గట్టయ్య, తోట కోటేష్, బిజెపి అభ్యర్థులు పెంచికుల రమాదేవి, చేపూరి హేమ, చిల్ల అర్చన, వడ్లూరి సుధాకర్, పెద్దెల్లి గీతాంజలి, సార్ల కనకయ్య, గుండేటి అనుదీపిక, రాజన్నల రాజు, దుంప వెంకటేష్, గుర్రం చంద్రశేఖర్ రెడ్డి, అనుకరి సాయికృష్ణ, బత్తిని కవిత, జిట్టా మంగ, సంగ లహరిక, కార్యకర్తలు నరేష్, కుమార్, శ్రీనివాస్, శివ, కళ్యాణ్, రామకృష్ణ, మల్లేష్, సమర్, మహేష్, వేణు, వార్డుకు చెందిన ఇంచార్జిలు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్,బిజెపికి బిగ్ షాక్



**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురిలో బీఆర్ఎస్, బిజెపిలకు ఆదివారం గట్టి షాక్ తగిలింది. బిజెపి ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ధర్మపురి ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడుల సెట్టి మ హేష్‌లు తమ పార్టీలకు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆ హ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన, సంక్షేమ విధానాలు, నాయకత్వంపై న మ్మకంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.

# 108 ఉద్యోగులకు ఘన సన్మానం – వీడ్కోలు సభ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లా 108 అంబులెన్స్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో, 108 అంబులెన్స్ సేవల్లో విధులు నిర్వహిస్తూ పోటీ పరీక్షల కు హాజరై ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఉద్యోగు లకు ఘనంగా సన్మానించి వీడ్కోలు సభ నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దాసారం సంపత్, ప్రధాన కార్యదర్శి పడిదం కుమార్లు ఉద్యోగు లను ఘనంగా సన్మానించారు. 108 అంబులెన్స్ సేవ ల్లో 18 సంవత్సరాల పాటు ఎమర్జెన్సీ టెక్నీషియన్ లుగా పనిచేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడిన ఈఎంటి



అబ్దుల్ చాంద్, పులి మధు, మెరుగు సంపత్, మోతే కనకయ్యలు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం 108 ఉద్యోగులందరికీ గర్వకారణమని సంఘ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తోటిఉద్యోగులు, 108 ఉద్యోగుల సంఘం నాయకులు నలుగురు ఉద్యోగు లను శాల్వాలతో ఘనంగా సన్మానించి, మెమోరండం అందజేశారు. సేవలతో పాటు కష్టపడి చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించడం అభినందనీయమని, ఇది మిగిలిన 108 ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తుం దని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా 108 ఉద్యోగులు దాసారం సంపత్, పడిదం కుమార్ రాజు, రఘుపతి, శ్రీనివాస్, కారంగుల సంపత్, అభి రామ్, అనిల్, సతీష్, గద్దల స్వామి, రాజు కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## కార్యక్రమానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** పోతుగల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 19941995 10వ తరగతి వరకు చదువుకున్న పూర్వపు విద్యా ర్థిని విద్యార్థులు ఈ నెల 13వ తేదీన నిర్వహిస్తున్న స్కూల్ ప్లాటినంజూబ్లీ వేడుకలో భాగంగా సాంస్కృ తిక కార్యక్రమానికి అలాగే స్కూల్ లో కావలసిన వసతులకు తమవంతుగా 25,000/రూపాయలు ప్రధానోపాధ్యాయులు సురభి రాధాకిషన్ రావు కి అందచేశారు. తరువాత తమతోని చుదువుకున్న మిత్రుడు పిట్ల దేవరాజు గత నెల క్రితం మస్కట్ లో గుండెపోటుతో మరణించాడు. ఇట్టి విషయం తెలిసి తోటి స్నేహితులు 10వ తరగతి బ్యాచ్ అందరు కలిసి 40,000/ రూపాయలు దేవరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఇట్టి కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు సురభి రాధాకి షన్ రావు, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, భూపతి, గౌతమ్ రావు, పెద్దిగారి శ్రీనివాస్, వార్డు మెంబర్ లు జంగ రాజు, వంగపెల్లి కనుకయ్య, తోట ధర్మేందర్, నాంపెల్లి రమేష్, విద్యార్థులు గణేష్ గౌడ్, ఎండి నజీర్, రాజు, బాబు, రాజలింగం, రాజు, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ జాతర ఉత్సవాలు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని రాఘవ పేట గ్రామంలో గత ఆదివారం పెద్దమ్మ జాతర ఉత్సవాలు ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహి ంచారు. గత ఆదివారం అద్దకానికి వెళ్లిన అమ్మ వారు తిరిగి ఆదివారం గ్రామానికి చేరుకోగా పోత రాజుల విన్యాసాలు డప్పు చప్పులతో గ్రామం లో ఊరేగింపు చేపట్టి పెద్దమ్మతల్లి ఆలయంలో ప్ర తిష్టించారు. కాగా ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ప్రతిష్టాపన అనంతరం కుల సం ఘాల ఆధ్వర్యంలో అమ్మవారికి మొక్కులను చెల్లి ంచుకుని బలిదానాలు చేశారు. గ్రామ సర్పంచ్ శ్రీ నివాస్, సంతోష్, రవికుమార్, రాకేష్, గ్రామస్తు లు , కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** శనివారం రాత్రివేళ అ క్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు మల్లాపూర్ ఎస్సై అనిల్ ఆదివారం తెలిపారు. ఎలాంటి అనుమతులు లే కుండా గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్న లా రీని ట్రాక్టర్లను సాతారం గ్రామ శివారులో పట్టుకొ ని లారీ ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపా రు. మండల వ్యాప్తంగా అనుమతులు లేకుండా ఇ సుక అక్రమ రవాణా చేస్తే ఫిర్యాదు చేయాలని పట్టుకొని చర్యలు తీసుకుంటామని సూచించారు.

# హామీలిచ్చి ఓట్ల కోసం మొండిచెయ్యి

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**ప్రజాపక్షం/ముత్తారం :** ఓట్లు ఎన్నికలు వస్తేనే పథకా లు గుర్తుకు వచ్చే కాంగ్రెస్పార్టీ మళ్లీ అమలు చేయని హామీలు ఇచ్చి ఓట్లు దండుకోవాలని చూస్తుందని మం థని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మున్సి పల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం గోదావ రిఖని పట్టణంలోని 10వ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థి అ డ్డాల గట్టయ్య, 13వ డివిజన్ బిఆర్ఎస్అభ్యర్థి కటుకు స్వాతి ప్రవీణ్ కుమార్ లకు మద్దతుగా ఎన్నికల ప్రచా రంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్, కేం ద్రంలో బిజెపి ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా ఇక్కడ మాత్రం అభివృద్ధి శూన్యమన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామంటూ ఇంటింటికి గ్యారెంటీ కార్డులు ఇచ్చారని, కానీ రెండేళ్లు గడుస్తున్నా ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను వెక్కిరిస్తూ తాము మరింత గొప్పగా పథకాలను అమలు చేస్తామని చెప్పారని, కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తామనిచెప్పి ఈ సమేత్తు



బంగారం కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. పెన్షన్ పెంపు, మహిళలకు రూ.2500లు ఇస్తామని మోసం చేశారని ఆయన గుర్తు చేశారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టడం, దాడులు చేస్తున్నారు. పథకాలు ఎక్కడ అమలు చేయాల్సి వస్తుందోనని రోజు కెసిఆర్ తిడుతూ కాలాన్ని వృథా చేస్తున్నాడన్నారు. ఇక్క డ బిఆర్ఎస్ అభ్యర్థిగా నిలిచిన అడ్డాల గట్టయ్యను గెలి పించుకుంటే మీ కోసం పోరా టం చేస్తాడని, ప్రభు త్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాడని అన్నారు. సింగరేణి కార్మికులు ఎక్కువగా ఈ ప్రాంతంలో అడ్డాల గట్టయ్యతో పాటు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ పాలన అంటేనే చీకటి అని, అలాంటి పాలన పోవాలని ప్రజలు రోజులు లెక్కపెడుతున్నారని అన్నారు.

# లేబర్ కోడ్‌ల రద్దుకై దేశవ్యాప్త సమ్మె

**ప్రజాపక్షం/వీర్నపల్లి :** కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చి న 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఈ నెల 12న తలపెట్టిన దేవవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాల ని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పొత్తూరి రాజం ఆధ్వర్యంలో కరపత్రాలను కార్మిక సంఘాల నాయకులతో కలిసి ఆదివారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సవరణ చట్టం 2025, జిరామ్ జీ చట్టం, విత్తన సవర ణ బిల్లు, ఎల్ఐసిలో 100% విదేశీ పెట్టుబడులను అ నుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉప సంహరించుకోవాలని, కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేవవ్యా ప్త సార్వత్రిక సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు పూర్తి మద్దతు ఇచ్చి సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యా క్షులు నరేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మాజీ మండల అధ్యక్షులు దేవయ్య, రాజం, కార్మిక నాయ కులు చంద్రయ్య, అంజయ్య, పోచయ్య, దేవరాజు, రాజయ్య, రాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండవ డివిజన్ సమగ్రాభివృద్ధే లక్ష్యం



**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ కార్పొరేషన్ పరి ధిలోని రెండవ డివిజన్ (తీగలగుట్టపల్లి) సమగ్రాభి వృద్దే లక్ష్యంగా కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తు న్నట్లు రెండవ డివిజన్ బిజెపి అభ్యర్థి కొలగాని శ్రీని వాస్ అన్నారు. ఆదివారం డివిజన్ లోని అమ్మ గుడి చౌరస్తా నుంచి తీగల గట్టపల్లి వరకు భారీ తీశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత పాలక వర్గంలో ఇదే డివిజన్ 1వ డివిజన్గా ఉండేదని అప్పుడు అందరి ఆశీర్వాదంతో కార్పొరేటర్గా గెలి పించారని అన్నారు. గత ఐదేళ్లలో కార్పొరేటర్ గా డివి జన్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని తెలి పారు. అవినీతికి తావులేకుండా డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో డివిజన్‌లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ లోని సరస్వతీ నగర్ లో ప్రతి ఎండ కాలంలో తీవ్ర మైన తాగునీటి సమస్య ఉండేదని, ఒక కోటి 95 లక్షల తో మంచి నీటీ పైపు లైన్ పూర్తి చేసి తాగునీటికి సమ స్యకు శాశ్వత పరిష్కారం చేశామన్నారు. అలాగే తీగ లగుట్టపల్లి, చంద్రపురి కాలనీ, గాయత్రి నగర్, కార్పెం టర్ కాలనీ, కెఆర్ కాలనీలలో రోడ్లు, డ్రైనేజీలు,తాగు నీటి సరఫరా, వీది లైట్లు, నూతన ట్రాన్స్‌ఫార్మర్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజన్ లోని కోదండరా మాలయం దగ్గర కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంపీ నిధులు రూ.10 లక్షలు మంజూరి చేయించి నట్లు శ్రీనివాస్ తెలిపారు. గత ఐదేళ్లలో సుమారుగా రూ.12 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరిం చారు. డివిజన్ లో ఇంకా చేయవలసిన అభివృద్ధి ఉందని, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహ కారంతో డివిజన్ సమగ్రాభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నానన్నారు. సామాన్య వ్యక్తిగా అందరిలో ఒకరిగా, డివిజన్‌లోని ప్రజలకు ఏ అవసరం వచ్చిన అందుబాటులో ఉంటూ డివిజన్ సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న తనను 2వ డివిజన్ కార్పొరే టర్ గా గెలిపించాలని శ్రీనివాస్ కోరారు. ఈ ర్యాలీలో డివిజన్ లోని మహిళలు, బిజెపి నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

## అబాకస్‌లో సత్తా చాటిన విద్యార్థులు



**మన తెలంగాణ/రామడుగు:** రామడుగు మండలం వెలిచాల సర స్వతి హైస్కూల్ విద్యార్థులు అబాకస్ రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచా టి జీనియస్ అవార్డులు సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పు ల శ్రీనివాస్ తెలిపారు. విశ్వమ్ ఎడ్యుటెక్ హైదరాబాద్ లో ఆది వారం నిర్వహించిన పోటీల్లో దైవాల విశ్వజిత్, చిమ్మల్ల మనస్వి, మేకల భవిష్య అబాకస్ విజ్యులైజేషన్ లో కన్సోలేషన్ బహుమతులు పొందినట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలో సత్తాచాటిన విద్యా ర్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

## కళాకారుల బృందంపై దాడి

**ప్రజాపక్షం/ముత్తారం :** ఓట్లు వేయలేదని పుట్ట మధు అనుచరులు బిసి బిడ్డల మీద వరుస రాజకీయ దాడులతో పెద్దపల్లి జిల్లా ముత్తా రం మండలంలోని అడవి శ్రీరాంపూర్ నుంచి అమెరికా తానా సెల క్షన్ వరకు ఎంపికైన కళా బృందాలుస్థానిక ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల కళాకారుల పైన దాడులకు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు.అసెంబ్లీ, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్కి ప్రచారం చేసినందుకు కళాకారుల మీద పుట్ట.మధు అనుచరులు శుక్రవారం రాత్రి దాడి చేసారు. ఈ విషయం పైన ముత్తారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.

## యువ నాయకుడు అరుణ్ వైపు రెండు వార్డు ప్రజల చూపు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** యువ నాయకుడు గాజుల అరుణ్ ప్ర చారానికి రెండో వార్డు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. నిత్యం వార్డు ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలిసినవాడిగా భారత రాష్ట్ర సమితి నుండి రెండు వార్డ్ సంస్థ అభ్యర్థిగా గాజుల అరుణ్ బరిలో నిలిచారు. ప్రజా సమస్యలు తెలిసిన నాయకుడిగా మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ప్రియ శిష్యుడిగా పేరున్న గాజుల అరుణ్ రెండో వార్డ్ కౌన్సిలర్ గా గెలుపు దిశగా తన ప్రచా రాన్ని కొనసాగిస్తున్నాడు. దాసరి మనోహర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సుల్తానాబాద్ పట్టణంలోని పలువురు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించారు. నామినేషన్ వేసి న మొదలు రెండో వార్డులో ప్రతి గడపగడప తిరుగుతూ ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నాడు. తనని భారీ మె జారిటీతో గెలిపిస్తే రెండో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా నని వార్డు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం పోరా టం చేస్తానని అరుణ్ అన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు...



**ప్రజాపక్షం/వీర్నపల్లి :** మండల కేంద్రంలోని గర్జనపల్లి గ్రామం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే మహిళలు పిల్ల పాపలతో కలిసి డప్పు చప్పుల్లతో ఊరేగింపుగా చలి బోనాలను గ్రామ దేవత పోచమ్మ తల్లికి సమర్పించారు. గ్రామంలోని ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని, పాడి పంటలు సస్య శ్యామలం అవ్వాలని మొక్కులు చెల్లించారు.

## దుబాయ్‌లో యువకుడి ఆత్మహత్య

**ప్రజాపక్షం/వీర్నపల్లి :** మండల కేంద్రంలోని కంచర్ల గ్రామానికి చెందిన వరికుప్పల రాకేష్(24) దుబాయ్‌లో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. మృతుని స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం రాకేష్ గత ఏడాది క్రిందట ఉపాధి నిమిత్తం దుబాయ్ వచ్చాడని, తన సొంత ఊరిలో ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి చెంది శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్ప డినట్లు సోషల్ మీడియా ద్వారా తెలిపారు. రాకేష్ మృతితో కంచర్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# వేములవాడ మున్సిపల్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్



ప్రజాపక్షం/వేములవాడ: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఆదివారం వేములవాడ మున్సిపల్ పరిధిలో జిల్లా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏస్పీ మాట్లాడుతూ ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుతగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పక పాటించాలని, ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వేములవాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా అక్రమ మద్యం, డబ్బు, ఇతర వస్తువులు రవాణా చేస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. ఫ్లాగ్ మార్చ్ లో టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఆర్.ఐ సురేష్,ఎస్.ఐలు రామ్మోహన్, రాజు,శ్రావణ్ యాదవ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుంగ్ ఫు సెల్ఫ్ డిఫెన్స్ పోటీలో కెజిబివి బాలికలు గోల్డ్ మెడల్

ప్రజాపక్షం/గొల్లపల్లి: ఆల్ స్టైల్ కుంగ్ ఫు యూనిట్ ఆఫ్ తెలంగాణ మాస్టర్స్ ఆధ్వర్యంలో సోమగూడెం గ్రామం బెల్లంపల్లి మండలం మంచిర్యాల జిల్లా లో జరిగింది.ఈ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు అండ్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో ఉన్న, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, నుండి 14 మంది బాలికలకు ఆరవ రాష్ట్ర స్థాయి బాలికల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్ సాధించిన వీరిని తల్లిదండ్రులు ఉపాధ్యాయురాలు మాస్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ మాటేటి తిరుపతి, పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ. కుంపు కరేటే విద్య నేర్చుకోవడం వల్ల విద్యార్థులు మానసికంగా శరీరకంగా ఆత్మస్థైర్యం కోల్పోకుండా మనోధైర్యంగా ఉంటారని. బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిటి మాస్టర్, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## అధికారం లేని కెటిఆర్ సిరిసిల్లను ఎలా అభివృద్ధి చేస్తావ్?



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : పది సంవత్సరాలు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేనోడు ఇప్పుడు రాష్ట్రంలో, కేంద్రంలో అధికారం లేని కేటీఆర్ సిరిసిల్లను ఎలా అభివృద్ధి చేస్తావో చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ప్రశ్నించారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇప్పటివరకు ఎన్నిద్రలు తీశాడో,లేదో కానీ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా గత మూడు రోజుల నుండి సిరిసిల్లలో ఉంటూ వార్డ్ వార్డ్ తిరుగుతూ నన్ను ఒక ఎమ్మెల్యే గా కాకుండా ఒక వార్డ్ సభ్యునిగా అడుగుతున్నానని అనుకొని బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని, గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేకు ఎలాంటి నిధులు ఉండవని, రాష్ట్రంలో కూడా మీ ప్రభుత్వం లేదని ఏ విధంగా అభివృద్ధి చేస్తావన్నారు. సర్పంచ్ ఎన్నికలలో పలుచోట్ల చేజారి పోయాయని అదేవిధంగా సిరిసిల్ల మున్సిపల్ చేజారితే ఇక్కడి నుండి పలాయనం చిత్తగించాల్సి వస్తుందని గత నాలుగైదు రోజుల నుండి ఇక్కడుంటూ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తూ గెలవాలని ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుండి రూపాయి పనిచేయలేదని అన్నారు.ఈనెల 11 వ తారీకున జరిగే ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే సిరిసిల్ల మున్సిపాలిటీని అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఎన్నికల ఇంచార్జ్ నటరాజ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారిని రజిత ఆధ్వర్యంలో ఆదివారం సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ సలీం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సహ చట్టం పై అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. పౌరులు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని అధికారికంగా తీసుకోవడానికి ఇది ఒక సాధనమని అన్నారు. ఈ కార్యక్రమంలో సహ చట్టం జోనల్ సెక్రెటరీ పరంకుశం నరసయ్య, జిల్లా సెక్రెటరీ సామల్ల గంగాధర్, యు భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్–2026




ప్రజాపక్షం/ వేములవాడ టౌన్: నేటి సమాజంలో ఆత్మరక్షణ ప్రతి ఒక్కరికీ అత్యవసరమైందని, ముఖ్యంగా విద్యార్థులు కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ప్రముఖులు పేర్కొన్నారు. కరాటే కేవలం పోరాట విద్య మాత్రమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, ఏకాగ్రతను పెంచి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని వారు తెలిపారు. ఒకినవ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో, వేములవాడ బీసీ సాధికారిత సంఘం సహకారంతో వేములవాడ బైపాస్ రోడ్డులోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ఉత్తర తెలంగాణ 5 లెవల్ జిల్లాల ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్–2026 పోటీలు వైభవంగా నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, ప్రధాన కార్యదర్శి మాస్టర్ మన్నన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు ఉత్తర తెలంగాణకు చెందిన 12 జిల్లాల నుంచి పెద్ద ఎత్తున క్రీడాకారులు హాజరయ్యారు. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, "కరాటే విద్య శత్రువుల నుంచి మాత్రమే కాకుండా అనుకోని ప్రమాదాల నుంచి కూడా రక్షిస్తుంది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కరాటే మాస్టర్స్, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ పోటీలు ఉత్తర తెలంగాణలో క్రీడాస్ఫూర్తిని మరింత పెంచేలా విజయవంతమయ్యాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్, మెండయ్య, సురభి వేణుగోపాల్, రాజిరెడ్డి, జాలిల్, లింగయ్య, రమేష్ పెద్ద ఎత్తున పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుండంపల్లిలో మల్లన్న జాతర వేడుకలు

ప్రజాపక్షం/మల్లాపూర్ : మండలంలోని గుండంపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఆదివారం జరిగింది. కాగా ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకుడు కృష్ణారావు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో చేపట్టిన మహిళ సంఘ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నరసయ్య, ఏఎంసీ చైర్మన్ పుష్పలత భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి ఉపసర్పంచ్ గంగాధర్, భూపెల్లి దేవయ్య మామిడి లక్ష్మి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, నాయకులు అంజయ్య, మల్లయ్య, కిరణ్, కొమురయ్య, ఆనంద్, సోమయ్య, గంగాధర్, తదితరులు ఉన్నారు.

## ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కేసులు తప్పవు



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు భయభ్రాంతులకు లోను కాకుండా,స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు చెక్ పోస్టులు, వీడియో సర్వైలెన్స్ బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఎవరైనా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరించినా, డబ్బు, మద్యం లేదా ఇతర ప్రలోభాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సోమవారం 5 గంటలకు ఎన్నికల ప్రచారం ముగుస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రచార గడువు ముగిసిన తర్వాత ఎటువంటి ర్యాలీలు, సభలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.

## పోలింగ్ కోసం సర్వం సిద్ధం చేయండి

ప్రజాపక్షం/ధర్మపురి : ఈనెల 11న రాష్ట్రంలో జరిగే రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల కోసం సర్వం సిద్ధం చేయాలని జగిత్యాల జిల్లా అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ బి.రాజాగౌడ్ అధికారులను ఆదేశించారు.ఆదివారం ధర్మపురి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కార్యాలయంలో పోలింగ్ సామాగ్రిని తనిఖీ చేశారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలతోపాటు రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కౌంటర్లలో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఈనెల 9 వరకు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ మామిల్ల శ్రీనివాసరావు ఎన్నికల అధికారులు ఉన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణ కమిటీ ఏర్పాటు

ప్రజాపక్షం/గొల్లపల్లి : భరత జాతి ముద్దుబిడ్డ ..వీరత్వం పరాక్రమానికి ప్రతీకగా భావించే ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని అగ్గిమల్ల గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణం కోసం ఆదివారం కమిటీని ఏర్పాటు చేశారు .శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులుగా పాల సాగర్ ,ఉపాధ్యక్షులు సట్ట సందయ్య ,క్యాషియర్ బండి రవి ,సెక్రెటరీ మారం హరీష్ ,సలహాదారుడిగా కొక్కు సురేష్, సంయుక్త కార్యదర్శిగా కత్తి మహేష్ , సహాయక కార్యదర్శిగా ,బండి మల్లేష్ లను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంకణాల వసంత లక్ష్మణ్ , ఉప సర్పంచ్ తడవేణి నరేష్ ,వార్డు సభ్యులు కుల సంఘాల పెద్దలు యూత్ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ముక్తేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామంలో శ్రీ శుభానంద మాత సమేత శ్రీ ముక్తేశ్వర స్వామి అష్టమ (ఎనిమిది)వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి ఆలయంలో మాఘ బహుళ సప్తమి పురస్కరించు అని పురస్కరించుకొని శివ కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.ఉదయత్పూర్వం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం గణపతి పూజ అంకురార్పణం ప్రధాన కలశ స్థాపన శ్రీ సుభానంద మాత సమేత శ్రీ ముక్తేశ్వర స్వామి సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకం మొదలగు కార్యక్రమాలు వేద పండితులు వేద విద్య సామ్రాట్ జ్యోతిష్య రత్న బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యాచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి.కళ్యాణ మహోత్సవం ముహూర్త సమయానికి ఉత్సవ మూర్తులను హనుమాన్ ఆలయం నుంచి సన్నాయి వాయిద్యాలతో ఎదురుకోలు నిర్వహించి కళ్యాణ మండపానికి తీసుకొచ్చి మంగళ వాయిద్యాల నడుమ వేద పండితుల మంత్రోచనాలు మధ్య ముక్తేశ్వర స్వామి తలంబ్రాలను కన్నుల పండుగ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ కాసం రాజశేఖర్ స్వామి స్వామికి కళ్యాణ పట్టు వస్త్రాలను అందజేశారు.పరమేశ్వరుడికి యజ్ఞోపవీతధారణ పర్వాలు జరిపిన అర్చకులు జిలకర బెల్లం కన్య దానతంతు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దావు తిరుపతి,చింతపండు తిరుపతి,బలిజపల్లి తిరుపతి ,ఉప్పుల రాజేష్,బలిజపల్లి గంగారెడ్డి ,దావకొండయ్య స్వామివారి భక్తులు, మహిళలు,గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బైపాస్ రోడ్డుకు మరమ్మతులు

ప్రజాపక్షం /మల్లాపూర్ : మండల కేంద్రంలోని వడ్డెర కాలనీ వివిరావుపేట వెళ్లే రోడ్డు మార్గం గుంతల మయం కావడంతో ఆదివారం తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. గుంతలు కావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని దృష్టిలో ఉంచుకొని సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మణ్, ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి, కిసాన్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్న, పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన విద్యాకుసుమాలు

ప్రజాపక్షం /వేలేరు :వేలేరు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఆదివారం నర్సంపేటలో జరిగిన ఆల్ ఇండియా కరాటే చాంపియన్ షిప్ 2026 పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించారని సోడశపల్లి గ్రామానికి చెందిన కరాటే మాస్టర్ కొయ్యడ సందీప్ తెలిపారు.ఈసందర్భంగా సందీప్ మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు సబర్మతి పాఠశాలకు చెందిన రుద్రోజు విద్యధరణి 3వతరగతి,ప్రభుత్వ పాఠశాలకు చెందిన సుదేష్ణ 6వ తరగతి,సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలకు చెందిన విక్రమం 7వ తరగతి,ప్రభుత్వ పాఠశాలలకు చెందిన హర్షిత్ 8వ తరగతి,రిషి 9వ తరగతి విద్యార్థులు గోల్డ్,సిల్వర్,సాధించడం హర్షించదగ్గవిషయంగా భావిస్తున్నాని ఇంకా అనేక మంది విద్యార్థుల తల్లి దండ్రులు తమ చిన్నారుల ఆత్మ రక్షణకోసం కరాటే లాంటి మార్శల్ ఆర్ట్స్ పోటీలలో పాల్గొనే విధంగా చూడాలని కోరారు.

## వర్ధన్నపేట ఎన్నికల ప్రచారంలోఇనగాల

ప్రజాపక్షం/వర్ధన్నపేట : మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేటలో మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్గా నియమితులైన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఈ నెల 11 జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తు మీద వేసి మన అభ్యర్థులందరినీ మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని వర్ధన్నపేట పట్టణ ప్రజలను కోరారు.ప్రజాప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల లోనే ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని, ఇప్పటికే మున్సిపాలిటీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు వేసుకున్నామని,మౌలిక సదుపాయాలు కల్పించుకున్నామన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని పుర పోరులో గెలిపించి స్థానిక సమస్యలను పరిష్కరించుకుందామని తెలపడం జరిగింది. అరుదైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటామని, రెండవ విడత ఏప్రిల్ లో ప్రారంభం అవుతుందని అన్నారు. రాష్ట్రంలో ఇంకా మూడు విడతలు అర్హులైన ఆడబిడ్డలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రచార రథాలు ప్రారంభం

ప్రజాపక్షం/పాలకుర్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీసోమేశ్వర లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో ఈనెల 14 నుంచి 18 వరకు జరిగే మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల ప్రచార రథాలను ఆదివారం దేవస్థానం ఆవరణలో ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రచార రథాల ద్వారా ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాలో మహాశివరాత్రి జాతర ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఆలయ సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్కుమార్, నాగరాజు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# నెక్కొండలో ముదిరాజ్ ఐక్యతకు నిదర్శనం

### గెలిచిన వార్డు సభ్యులకు ఘన సన్మానం



ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ మండల కేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల జరిగిన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో వార్డు సభ్యులుగా గెలుపొందిన ముద్రబోయిన శ్రీకాంత్, యాట శ్రావణి వినీత్, మౌటం మౌనిక కృష్ణంరాజు, చొప్పరి జ్యోతి శ్రీకాంత్లను ఘనంగా తరుపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షులు తోట సాంబయ్యతో పాటు కుల పెద్దలు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సొసైటీ కోశాధికారి సంకినేని రాజు, జంగం స్వామి, దుర్గాల కనకయ్య, యాట ఉప్పలయ్య, చొప్పరి సూరయ్య, దుండి రాజు, దుండి మల్లయ్య, దుండి రాజేందర్, దుండి రణధీర్, చొప్పరి దూదయ్య, పెండ్యాల రాజశేఖర్, యాట నరేష్, చొప్పరి రాజకుమార్, దుండి నిరంజన్, తదితరులు పాల్గొని నూతన ప్రజా ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీలో ఉన్నా ఏ స్థాయిలో ఉన్నా మన కమ్యూనిటీని మరవకూడదని, పదవులు శాశ్వతం కాదని, ప్రజల సేవ అసలు లక్ష్యం కావాలని హితవు పలికారు. ముదిరాజ్ కమ్యూనిటీ అభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమం ముదిరాజ్ సమాజ ఐక్యతకు, ప్రజా సేవ పట్ల కమ్యూనిటీ తీసుకుంటున్న బాధ్యతకు స్పష్టమైన నిదర్శనంగా నిలిచిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# బిఆర్ఎస్ ఏం చేసిందని ఓటెయ్యాలి:ఈటెల



ప్రజాపక్షం/జనగామ:బిఆర్ఎస్ పదేండ్లు అధికారంలో ఉండి ఏం చేసింది, ఇప్పుడు ఏం చేస్తుందని ఆ పార్టీకి ఓటు వేయాలని మల్కాజిగిరి ఎంపి, బిజెపి జాతీయ నాయకులు ఈటెల రాజేందర్ ప్రశ్నించారు. ఆదివారం బిజెపి అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వయించారు. జనగామ పట్టణంలోని సంజయ్నగర్, అలేబ్ అడ్డాలో జరిగిన కార్నర్ మీటింగ్లలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రజలకు ఏం చేయలేదన్నారు. తెలంగాణ సొమ్ము దోచుకొని దాచుకున్నారే తప్ప ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తానని ఓట్లు అడుగుతున్నాడని ప్రశ్నించారు. విద్యా, వైద్యం అంటు గొప్పలు చెప్పడం, ప్రజల్ని మోసపూరిత వాగ్దానాలతో డైవర్ట్ చేయడం సరియైంది కాదన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, ఒక్కరికి పించన్ పెంచలేదన్నారు. మహిళలకు రెండు వేల ఐదు వందలు ఇస్తామనా ఇచ్చారా అంటు ప్రశ్నించారు. ఆ పార్టీ మాటలు నమ్మొద్దని, వార్డులు అభివృద్ధి చెందాలంటే బిజెపికి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఆరుట్ల దశమంత్రెడ్డి, జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, నాయకులు ఊడుల రమేష్, కెవిఎల్ఎన్ రెడ్డి, కొంతం శ్రీనివాస్, మాచర్ల స్వరూపతో పాటు పలువురు నాయకులు, బిజెపి అభ్యర్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని కాంక్షిస్తే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

### పల్లా రాజేశ్వర్రెడ్డి

ప్రజాపక్షం/జనగామ:అభివృద్ధిని కాంక్షించే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి జనగామ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం జనగామ పట్టణంలోని మూడు, ఏడు, 28,30 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధియే లక్ష్యంగా బిఆర్ఎస్ పనిచేస్తుందన్నారు. కొన్ని పార్టీ నాయకులు అవాక్కులు, చెవాక్కులు చేస్తున్నారని, వారి మాటలు నిజం కాదన్నారు. వాస్తవాల ఆధారంగా మాట్లాడాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎలా ఉందో, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేని దద్దమ్మ ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయలు, పింఛన్లు పెంపు ఏదని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమ్యలు పరిష్కరిస్తున్నారని, బిఆర్ఎస్ కౌన్సిలర్లు సైతం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. విద్యా, వైద్యం తన ముఖ్య లక్ష్యమని, తన కళాశాలలో జనగామ విద్యార్థులకు రాయితీ ఇవ్వడంతో పాటు తన హాస్పటల్ నీలిమాలో ఉచిత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. గతంలో ఎవరైనా ఇలాంటివి చేశారా..ఇప్పుడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. జనగామ మున్సిపాల్టీలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని, ప్రజలు ఆశీర్వదించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## ఆర్టిసి బస్టాండ్లో ప్రయివేట్ పాఠశాల బస్సుల హడావుడి

ప్రజాపక్షం/నెక్కొండ:వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో నర్సంపేట పట్టణానికి చెందిన ఒక ప్రయివేట్ పాఠశాల బస్సు యథేచ్ఛగా తిరుగుతున్న దృశ్యం ఆందోళన కలిగిస్తోంది. ఆర్టిసి బస్టాండ్ పరిధిలోని ప్రయివేట్ వాహనాలు ప్రవేశించరాదన్న నిబంధన రాష్ట్రవ్యాప్తంగా అందరికి తెలిసిన విషయమే. అయినా ఇక్కడ బస్టాండ్ ఆవరణలోని బస్సును రివర్స్ చేయడం, తిప్పుకోవడం పాఠశాల విద్యార్థులను దించడం ఎక్కించుకోవడం జరగడం గమనార్హం. ఇదంతా జరుగుతున్నా ఆర్టిసి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా? లేక పరిస్థితి వారి దృష్టికి రాలేదా? అన్న సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆస్తులు పరిరక్షణ బాధ్యత వహించాల్సిన అధికారులు మౌనం వహిస్తే, ప్రయివేట్ పాఠశాల యజమాన్యాలకు అతి సాధారమైపోతుందన్న ఆవేదన వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా ఆర్టిసి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## నేడు నీటి సరఫరా బంద్

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:బల్దియా ప్రధాన కార్యాలయం ముందు ప్రధాన పైపులైన్ లీకేజీ మరమ్మత్తుల పనులు కొనసాగుతున్న దృష్ట్యా సోమవారం నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు బల్దియా ఇన్చార్జి ఎస్ఈ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన పైపులైన్కు లీకేజీ మరమ్మత్తు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో నగర పరిధిలోని రంగంపేట, రాజీవ్ కాలనీ, పోతన నగర్, కాపువాడ, చెరబండ, రాజు నగర్, దుర్గాదేవి కాలనీ, గాయత్రీ కాలనీ, విశాల్ మార్ట్, అభయాంజనేయ స్వామి టెంపుల్ ఏరియా, ప్రకృతి చికిత్సాలయం, ద్వారక నగర్, మట్టెవాడ కంటి ఆసుపత్రి, ఎన్టిఆర్ నగర్, ఆటో నగర్, ఎంజిఎం, హంటర్ రోడ్డు, కెఎంసి, పోచమ్మమైదాన్, తదితర ప్రాంతాల్లో నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయా ప్రాంత ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి బల్దియాకు సహకరించాలని ఇన్చార్జి ఎస్ఈ కోరారు.

## సిఐటియూ ఆధ్వర్యంలో సమ్మె కరపత్రం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:ఫిబ్రవరి 12వ తేదీన జరగబోయే దేశవ్యాప్తంగా సమ్మెకు సంబంధించిన సమ్మె కరపత్రం మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ రద్దు చేసి పర్మినెంట్ చేయాలని, దహన సంస్కారాలకు రూ.30వేల ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

ప్రజాపక్షం/దేవరుప్పుల: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సహకారంతో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు సాక్షి దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన గణితం, ఫిజికల్ సైన్స్ మెటీరియల్స్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుకన్య, మండల సాక్షి దినపత్రిక పాత్రికేయుడు లక్ష్మీ పతి, ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఖర్చుల లెక్కలు ఇవ్వని 25 మందికి అనర్హత ముప్పు?

ప్రజాపక్షం/నెక్కొండ:రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను బేఖాతరు చేస్తే మూడు సంవత్సరాలు ఎలాంటి ఎన్నికలలో పోటీ చేయకుండా రాజకీయ భవిష్యత్తే ప్రమాదంలో పడే పరిస్థితి నెక్కొండ మండలంలో కనిపిస్తోంది. గ్రామస్థాయిలో సర్పంచ్, వార్డు మెంబర్గా పోటీ చేసిన ప్రతి అభ్యర్థి తన ఎన్నికల ఖర్చుల వివరాలను తప్పనిసరిగా సంబంధిత జిల్లా ఆడిటర్ అధికారులకు సమర్పించాలన్న ఆదేశాలు ఉన్నప్పటికి, వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో ఇప్పటికి 25 మంది సర్పంచ్గా పోటీ చేసి గెలుపొదిన ఓడిపోయిన అభ్యర్థులు ఈ బాధ్యతను నిర్వర్తించలేదు. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం సర్పంచ్గా పోటీ చేసిన అభ్యర్థులు మాత్రమే వారి ఖర్చుల వివరాలు ఇవ్వాలని వార్డు మెంబర్గా పోటీ చేసినా అభ్యర్థుల ఖర్చుల వివరాలు తెలుపమని ఎన్నికల సంఘం కానీ ప్రభుత్వం కానీ మాకు ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని జిల్లా అధికారులు చెబుతున్నారు. నెక్కొండ మండలంలో మొత్తం 101 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ చేయగా 39 మంది గెలుపొందారు. వీరిలో 76 మంది ఇప్పటికే జిల్లా ఆడిటర్ అధికారి సునైనా చౌహాన్కు ఖర్చుల వివరాలు సమర్పించారని జిల్లా ఆడిటర్ కార్యాలయ అధికారి శాంతికుమార్ తెలిపారు. అయితే 39 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 25మంది అభ్యర్థులు మాత్రం నేటికి లెక్కలు ఇవ్వకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఓడిపోయిన కొందరు అభ్యర్థులు రాబోయే ఎంపిటిసి, సహకార సంఘం ఎన్నికలలో మరల పోటీ చేసి సానుభూతి పొందాలని భావిస్తున్న నేపథ్యంలో ఈ 25 మందిలో ఎవరైనా ఉంటే వారు నిబంధనల ప్రకారం పోటీకి అనర్హులు అయ్యే ప్రమాదం స్పష్టం కనిపిస్తోంది. చివరి అవకాశం ఉన్నప్పుడే ఖర్చుల వివరాలు సమర్పించకపోతే రాజకీయ ఆశలపై తనకు తాను నీళ్లు చల్లుకున్నట్లే అవుతుంది. ఈ అంశాన్ని అన్ని రాజకీయ పార్టీల నేతలు అభ్యర్థులు సీరియస్గా గమనించాల్సిన అవసరం ఉంది. ఎన్నికలు ప్రజాస్వామ్య పండగ అయితే, నిబంధనలు పాటించడమే దానికి పునాది.

# అడవిపంది దాడిలో వ్యక్తి తీవ్ర గాయాలు



ప్రజాపక్షం/పెంచికల్‌పేట్: పెంచికల్‌పేట మండలంలోని కొండెపల్లి గ్రామంలో అడవి పంది దాడిలో వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన ఆదివారం కలకలం సృష్టించింది. గ్రామానికి చెందిన డబ్బుల రాములు తన పొలంలో పనికి వెళ్తున్న సమయంలో ప్రాణ హిత చేవేళ్ళ ప్రాజెక్టు సమీపాన అకస్మాత్తుగా అడవిపంది దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సమయంలో కేకలు వేయ డంలో చుట్టుపక్కల రైతులు అక్కడికి చేరుకుని అడవిపందిని తిరిమికొట్టి గాయపడిన రాము లును వెంటనే చికిత్స నిమిత్తం కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. అడవి జంతువుల దాడులు ఇటీవల కాలంలో పెరిగిపోతుండ టంతో గ్రామంలో రైతులు భయాందోళనలు చెందుతున్నారు. అడవి పందుల వల్ల పంటన ష్టంతో పాటు ప్రాణనష్టం కూడా జరుగుతుం దని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సమాచారం అందుకున్న అటవీశాఖ బీట్ అధికారి మహేష్ ఘటనా స్థలాని పరిశీలించారు.

# సేవాలాల్.. వారోత్సవాలకు తరలిరండి

ప్రజాపక్షం/జన్నారం : నిర్మల్ జిల్లా ఖానా పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 20వ తేదీన జరుగనున్న సేవాలాల్ మహరాజ్ అధి కారిక జయంతి వారోత్సవాలకు అధిక స ంఘాలో తరలిరావాలని బంజారా సేవా సం ఘం రాష్ట్ర నాయకుడు రాజేశ్ నాయక్ కోరా రు. ఖానాపూర్‌లో జరుగనున్న ఉత్సవాలకు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే వెడమ బోజ్జు పటేల్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సంద ర్భంగా గిరిజన దర్భార్‌ను నిర్వహించనున్నా రని ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలం మహా గిరిజన తండాల్లో నివసిస్తున్న బంజారా గిరిజనులు అందరు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అలాగే నియోజకవర్గానికి వచ్చే గిరిజనులు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రా లను, ధరఖాస్తులను గిరిజన దర్భార్‌లో సమ ర్పించుకోవాలని కోరారు.

# 40 ఏళ్ల తర్వాత కలిసిన స్నేహితులు

ప్రజాపక్షం/భీమ్‌గల్ : 197980 కి చెందిన తోటి విద్యార్థులు 47 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవటం హృదయాన్ని హత్తుకునేలా ఘటనగా నిలిచింది. జీవిత ప్రయాణంలో ఎవరు ఎక్కడెకెళ్లినా కాలం ఎంత దూరం తీసుకెళ్లినా బాల్యస్నేహం మాత్రం చెదరని ఈ గెట్ టు గెదర్ చాటి చెప్పింది. ఎంతో కాలం తర్వాత కలుసుకున్న ఈ స్నేహ సమ్మేళనం అందరిలోనూ అపార మైన భావోద్వేగాన్ని రేకెత్తించి జీవితాంతం నిలిచిపోయే మధుర జ్ఞాపకారంగా మారింది.



# డివిజన్‌ల విభజనలో రెండు వార్డుల్లో ఓటర్ల పేరు..

## అభ్యర్థుల్లో నెలకొన్ని పోలింగ్ భయం...

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : అన్నా మీ ఓట్లు నావార్డు లోనే ఉన్నాయి.. మీరు తప్పకుండా నాకే ఓటు వేసి గెలి పించాలి... మీరు ఇప్పుడు నాకోసం కాస్త కష్టపడి వచ్చి ఓటు వేస్తే.. మీకు ఐదేళ్ళు రుణపడి ఉంటాఅన్నా... మీకు వెహికిల్ కూడా ఏర్పాటు చేస్తాను.. మర్చిపోవద్దు... ఇలా తమ డివిజన్‌లో ఓటు ఉండి పక్కవార్డులో ఉన్న వారిని, ఇక్కడ ఓటు హక్కు ఉండి వేరే ఊరిలో ఉన్న ఓటర్లను పోలింగ్ రోజు తీసుకువచ్చి తమకే ఓటు వేయాలని పడ రాని పాట్లు పడుతున్నా పోటీలో ఉన్న కొంత మంది కార్పో రేటర్ అభ్యర్థులు. మంచిర్యాల మున్సిపాలిటి నుండి మున్సిపల్ కార్పోరేషన్‌గా మారుస్తు డివిజన్‌ల విభజన సమయంలో పాత రెండు, వార్డులలోని కొంత భాగాలను కలుపుతు 2500 నుండి 3500 ఓటర్లు ఉండేలా డివిజన్ లను ఏర్పాటు చేశారు అధికారులు. ఆ సమయంలో ఒక వార్డును విభజిస్తు రెండు డివిజన్‌లలో కలుపే క్రమంలో ప్రతి డివిజన్‌లో దాదాపు 20 నుండి 30 ఓట్లు రెండు వార్డులలో నమోదు అయినట్లు తెలుస్తోంది. అలాగే వార్డుల విభజనలో సమయంలో ఒక డివిజన్‌లోని కొన్ని ఓట్లు మరొక డివిజన్ లిస్టులో ఉండి పోవడంతో ఆ డివిజ న్‌లో ప్రచారం చేసే వారికి తమ డివిజన్‌కు చెందిన ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారో తెలుసుకునేందుకు ఏకంగా ఒకరిద్ద రిని ఏర్పాటు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. అలాగే తమ డివిజన్‌లో ఉన్న ఓటర్లు మరోక డివిజన్‌తో పాటు గతంలో ఇక్కడ ఉండి ఓటర్లుగా నమోదు చేసుకుని ప్రస్తుతం వేరే ప్రాంతాలకు వెళ్ళిన వారి ఓట్లను గుర్తించి అభ్యర్థులు పడ రాని పాట్లు పడుతు వారి ఫోన్ నెంబర్లను తెలుసుకుని మరీ ఓటు వేయడానికి 11వ తేదీ రావాలని ఇందుకు అవ సరమైన ఖర్చులు కూడా ఇస్తామని హామీలు ఇస్తున్నారు. తమ డివిజన్‌లోని ఓటర్లు పట్టణంలోని వేరే వార్డులలో నివాసం ఉండే వారి ఇంటికి వెళ్తు మీరు ఉంటున్న వార్డులో ఓట్లు ఉన్నప్పటికి మన పరిచయంను గుర్తుంచు కుని మన డివిజన్‌లోనే ఓట్లు వేయాలని ప్రాధేయపడుతు న్నారు. మొత్తానికి తమ డివిజన్‌లోని ఓటర్లు కొందరు వేరే ప్రాంతాలలో ఉండటం, మరి కొందరికి రెండు డివిజన్‌ల లో ఓట్లు ఉండటంతో ఇలాంటి వారి వల్ల పోలింగ్ తక్కుగా జరిగితే, పోటీ ఎక్కువగా ఉన్న డివిజన్‌లలో గెలుపోటము లను నిర్ణయించే విధంగా ఉంటే ఏంటని ఇప్పటి నుండి మదన పడటంతో పాటు అలాంటి ఓటర్లను తమవైపు తిప్పుకుని పార్టీలలో బరిలో నిలిచిన అభ్యర్థులు తమకు అనుకూలంగా ఓట్లు పడేవిధంగా కసరత్తులు చేస్తున్నారు.

# బిఆర్‌ఎస్ పార్టీ నుండి మాధవరెడ్డిని సస్పెండ్ చేయాలి

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : బిఆర్‌ఎస్ పార్టీ నుండి బిసిల ద్రోహి మాధవరెడ్డిని సస్పెండ్ చేయాలని మంచి ర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో జాతీయ బిసి హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు అమలుకై జిఓ విడుదల చేసేస్త అగ్రకులానికి చెందిన మాధవరెడ్డి 50 శాతం సీలింగ్ రిజర్వేషన్లను దాటుతున్నాయని హైకోర్టును ఆశ్ర యించడంతో ఆ జిఓను హైకోర్టు కొట్టి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బిసిల కథ మళ్ళీ మొదటికి వచ్చిం దని అలాంటి వ్యక్తికి బిఆర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్‌గా బిఫాం ఇచ్చి ఎన్నికల ప్రచారంలో మాధవరెడ్డిని గెలిపించాలని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లకు అనుకూలమని చెబుతూనే బిసిల ద్రోహి మాధవరెడ్డిని పార్టీలో ఉంచుకుంటు ప్రచారం చేయడం బాధాకరం అని అన్నారు. బిసిలకు



అన్యాయం చేసే వారిని బిఆర్‌ఎస్ అక్కున చేర్చుకోవడం సరికాదని వెంటనే వైఖరి మార్చుకోవాలని లేకుంటే బిసి సమాజం బిఆర్‌ఎస్‌కు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీని వాస్, శాఖపురి బిమ్‌సేన్, చంద్రగిరి చంద్రమౌళి, వేముల అశోక్, అంకం సతీష్‌రాజు, సుధాకర్ పాల్గొన్నారు.

# మున్సిపల్,కార్పొరేషన్ ఎన్నికల్లో బిసిలను గెలిపించండి

## జిల్లా పద్మశాలి సంఘం నేతలు..

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల జిల్లాలో ఈ నెల 11న జరుగనున్న మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికల్లో ఎక్కడ బిసి అభ్యర్థులు బరిలో ఉన్న వారిని గెలిపించాలని జిల్లా భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు కోరారు. ఆదివారం మంచిర్యాలలో జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని చెన్నూర్, లక్షెట్టిపేట, బెల్లంపల్లి, క్యాతనపెల్లి మున్సిపాలిటీలతో పాటు నూతనంగా ఏర్ప డిన మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పద్మశాలి, వెనుకబడిన తరగతులైన బిసిలను రాజ కీయ పార్టీలకు అతీతంగా గెలిపించుకొని జిల్లాలోని బిసిల ఐకమత్యంను చాటుకోవాలని కోరారు. బిసి అభ్యర్థులతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కలుపుకుని కౌన్సిలర్లుగా,



కార్పోరేటర్లుగా గెలిపుకు కృషి చేయాలని కోరారు. భవిష్య త్‌లో ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల్లో కూడా బిసిల డంకా మోగించి 2029 అసెంబ్లీ ఎన్నికల్లో బిసిల సత్త చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంఘాల నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, రుక్మారావు, అడిచర్ల రాజేశం, నల్ల రవి, సాంబశివరావు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల కొరకు దరఖాస్తుల స్వీకరణ

## అక్రిడిటేషన్ కమిటి ఛైర్మన్, కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు అర్హులైన జర్నలిస్టుల నుండి ధరఖాస్తులు స్వీకరించడంజరుగుతుందని జిల్లా అక్రిడిటేషన్ కమిటి ఛైర్మన్, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్రిడిటేషన్ షెడ్యూల్ వెబ్‌సైట్ ప్రారంభించడంజరిగిందని, 202628 సంవత్సరానికి గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు స్వీకరించడం జరుగు తుందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మీడియా యాజమా న్యాలు, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కొరకు తమ ప్రతిని ధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాల యంకు పంపించా లని ఈ జాబితాలో ఉన్న అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ నుండి https://ipr. telangana. gov.in వెబ్‌సైట్ ద్వారా ధర



ఖాస్తులను సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

## బిజెపి ఎమ్మెల్యే గడ్డం వినోద్...



ప్రజాపక్షం/బెల్లంపల్లి : బెల్లంపల్లి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి చెంది ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలంటే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కోరారు. ఆదివారం బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో ఆయన కౌన్సిలర్ అభ్యర్థు లను గెలిపించాలని ఇంటింటికి తిరుగుతు ఓటర్లకు ఇంత వరకు చేసిన అభివృద్ధిని చూసి తమ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలి పించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే బెల్లంపల్లి పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ ప్రచారంలో బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి



ప్రజాపక్షం/కాసిపేట: మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని చిన్నధర్మారం గ్రామ శివాఉలో పేకాట స్థావరంపై కాసిపేట పోలీ సులు ఆదివారం దాడి చేసి నలుగురిపై కేసు నమోదు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌ఐ ఆంజనేయులు సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న నలుగురు నుండి 3100 రూపాయల నగదును జప్తు చేసుకున్నారు. షేక్‌టిప్పు సుల్తాన్, ఎండి యాకిస్, షేక్ హైమద్,షేక్ బఖుబుల్‌లపైకేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు.

# ఘనంగా ఉపాధ్యాయులు క్రికెట్ పోటీలు



ప్రజాపక్షం/రెబ్బెన : పిఆర్‌టియు యూనియన్ ఆవిర్భావ దినో త్సవం సందర్భంగా తెలంగాణ పిఆర్‌టియు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల పోటీలను ఆదివారం గోలేటిలో ప్రారంభించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన సింగరేణి జనరల్ మేనేజర్ నరేందర్, ఎస్‌ఐ వెంకటకృష్ణ, సర్పంచ్ బాబూ రావు ప్రారంభించారు. ఈ స ందర్భంగా జిఎం మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని, అలాగే క్రికెట్ ఆట ద్వారా క్రీడాస్ఫూరితో ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని అన్నారు.ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని వారి సేవలను కొనియాడారు. ఈ క్రికెట్ పోటీలలో 15 ప్రభుత్వ పాఠశా లల ఉపాధ్యాయులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో మండల జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పల నరసింహాచారి, జాడి జ్ఞానే శ్వర్, పత్తిపాక శ్రావణ్‌కుమార్, రాథోడ్ వినోద్ పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ అభ్యర్థుల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల మునిస్పల్ కార్పోరే షన్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆదివారం మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు వివిధ డివిజన్ లలో తన ప్రచారం నిర్వహించారు. కార్పోరేషన్ పరిధిలోని 17,18,19 డివిజన్‌లలో బిఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో మాజీ ఎమ్మె ల్యేతో పాటు ఆయన తనయుడు నడిపెల్లి విజిత్‌కుమార్, మాజీ ఛైర్మన్ పెంటరాజయ్య, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పోటీలో ఉన్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## తపస్ జిల్లా కోశాధికారిగా నర్సింలు

ప్రజాపక్షం/పాపన్నపేట:తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా కోశాధికారిగా మంగ నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏడుపాయలలో జరిగిన జిల్లా సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యత అప్పగించినందుకు రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి నివేదికను ప్రభుత్వం వెంటనే తెప్పించుకుని 45 ఫిట్మెంట్తో వేతన సవరణను చేయాలని కోరారు.

## పోచమ్మ తల్లికి చలి బోనాలు



ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం మాలపోచమ్మ తల్లికి మాల కులస్తుల ఆధ్వర్యంలో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాల కులస్తుల ఆధ్వర్యంలో మాల పోచమ్మ తల్లికి ధూప దీప నైవేద్యాలతో అమ్మవారికి బోనాలు సమర్పిస్తామన్నారు. అమ్మవారి కృపతో ఈ సంవత్సరం కూడా వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడి పంటలు సుభిక్షంగా పండాలని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండారి ఎల్లం, టంకరి ప్రశాంత్, మాల కుల సంఘ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జెండా మోసిన కార్యకర్తలనే కౌన్సిలర్లుగా గెలిపించాలి

### -మాజీ మంత్రి జీవన్ రెడ్డి

ప్రజాపక్షం/జగిత్యాల :జెండా మోసిన కార్యకర్తలనే కౌన్సిలర్లుగా గెలిపించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని 28వ వార్డులోని వాణీనగర్ స్వంతత్ర అభ్యర్థిని బైర్నేని భాగ్య, 4వ వార్డులోని చిలుక వాడలో స్వతంత్ర అభ్యర్థి పులి రమేష్కు, 38వ వార్డులోని పోచమ్మ వాడలో స్వతంత్ర అభ్యర్థి జంగిలి ఓంకార్లకు మద్దతుగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు కాదని బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చారని ఇది న్యాయమా అని ప్రశ్నించారు. జెండా మోసిన కార్యకర్తల నోటి కాడ బుక్క ఎత్తుకోపోయేవారిని నమ్మవద్దన్నారు. జగిత్యాలలో అధికారానికి, ఆత్మగౌరవనాకి మధ్య జరుగుతున్న పోటీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసి టికెట్ రాని స్వతంత్య అభ్యర్థులను బారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ రోడ్ షోలు, ఇంటింటి ప్రచారాలను జీవన్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.



## 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### హనుమకొండ జిల్లా సిఐటియు కోశాధికారి బొట్ల చక్రపాణి



ప్రజాపక్షం/పరకాల: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను యజమానులకు కట్టు బానిసల్లాగా మార్చే విధంగా రూపొందించిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని విబిజి రాంజీ బిల్లును విత్తన చట్టాన్ని విద్యుత్ సంస్కరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక ఉద్యోగ వర్గం పాల్గొని జయప్రదం చేయాలని హనుమకొండ జిల్లా సిఐటియు కోశాధికారి బొట్ల చక్రపాణి కోరారు. ఆదివారం హుజురాబాద్ రోడ్డు లోని పెట్రోల్ బంక్ నుండి న్యూ భాస్కర్ సిమెంట్ ఐరన్ షాప్ వరకు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చక్రపాణి పాల్గొని మాట్లాడుతూకార్మికులు ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకు రావడం ఫలితంగా యూనియన్ పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ చట్టం నుంచి 70 శాతం కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పర్మినెంట్ కార్మికుల బదులు ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ తీసుకురావడం వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ కూలీలకు నష్టం చేసే చర్యలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని ఈ సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు బొచ్చు ఆదాం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంగపాణి, నాయకులు కమల్ మోహన్, రాజమౌళి, సాంబయ్య, రమేష్, ఉపేందర్, రాజయ్య, కమలాకర్ రవి తో పాటు 50 మంది కార్మికులు పాల్గొన్నారు.

## పరకాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం



ప్రజాపక్షం/పరకాల: పరకాల పురపాలక సంఘం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కుడా చైర్మన్,డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు.పరకాల 17వ వార్డు అభ్యర్థి బొచ్చు సుభద్ర, 20వ వార్డు అభ్యర్థి పాలకుర్తి శ్రీనివాస్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. పరకాల మున్సిపాలిటీలోని 17వ , 20వ వార్డులలో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మన వార్డు మన కాంగ్రెస్" అనే నినాదంతో పర్యటించి, స్థానిక ప్రజల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను అడిగి తెలుకున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పరకాలలో డ్రైనేజీ వ్యవస్థ అస్త వ్యస్తమైందని, రోడ్లు గుంతలమయంగా మారాయని, ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న డ్రైనేజీ పనులు, అసంపూర్తిగా ఉన్న రోడ్లు ఎవరి పాపమో మీ అందరికీ తెలుసు అని అన్నారు. ప్రజా ప్రభుత్వంతోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి మన వార్డును అభివృద్ధి పథంలో నడిపించుకుందామని.. ప్రజా సమస్యలే అజెండాగా.. వార్డుల అభివృద్ధి కోసం నడుం బిగిద్దామని.. మన వార్డును ఆదర్శ వార్డుగా మార్చుకుందామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న ఆరు గ్యారెంటీలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని.. ఇదే స్ఫూర్తితో పరకాల మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం అని భరోసా ఇచ్చారు. అభివృద్ధిని ఆహ్వానిద్దాం. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి పరకాల భవిష్యత్తును మార్చుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నేటి తరానికి ఆదర్శప్రాయురాలు భాష బోయిన కనకమ్మ

### సిపిఐరాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి



ప్రజాపక్షం/ఎల్కతుర్తి : సమాజంలో అసమానతలు నిర్మూలించబడి దోపిడీ పీడన వివక్షతల నిర్మూలన జరిగి సమ సమాజం ఏర్పడాలని విప్లవోద్యమం కొన సాగుతున్న నేపథ్యంలో భాష బోయిన కనకమ్మ మరణం విప్లవోద్యమానికి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి తెలిపారు. శనివారం ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో భాష బోయిన కనకమ్మ భౌతిక కాయంపై ఎర్రగుడ్డ కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ కొడుకు బీరప్ప సాయుధ పోరాటంలో భూమి పంచాలని, కూలి పెంచాలని, ధరలు దించాలని దోపిడీ పీడన వివక్షతల నుండి ప్రజల్ని విముక్తి చేయాలని ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని, కొడుకు బీరప్పతోపాటు తల్లి భాష బోయిన కనకమ్మను తీవ్ర రాజ్య నిర్బంధం ఎదుర్కొన్నటువంటి ధీరురాలు కనుకమ్మ అని తెలిపారు. తండ్రి భాష బోయిన బౌత్ మల్లయ్య కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టిన కనకవ్వ కొడుకు చేస్తున్న ప్రజాపోరుకు ధైర్యాన్ని తోడునిచ్చిందని, గొర్ల పెంపకంతో కుటుంబాన్ని పోషించుకుంటూ పీడితుల పక్షపాతిగా కొడుకు చేస్తున్న ప్రజా పోరాటాలకు తల్లిగా తండ్రి బౌతు మల్లయ్య అందించిన ఎర్ర జెండాకు అండగా నిలిచిన నిలువెత్తు నిదర్శనం భాష బోయిన కనకమ్మ అని, ఆమె నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయం అని కొనియాడారు. లాటి చార్జీలను, పోలీస్ స్టేషన్లలో నిర్బంధాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధీరురాలు భాష బోయిన కనకమ్మ నేటి తరం మహిళలకు, కార్మిక వర్గానికి స్ఫూర్తిదాయకమన్నారు. పేదరికం దిగువ కులం, నిరక్షరాస్యత ఏది కూడా సామాజిక విప్లవోద్యమానికి అడ్డంకి కాదు అనడానికి కనకవ్వే నిదర్శనమని పేర్కొన్నారు. తండ్రి అందించిన ఎర్ర జెండా నీడలోనే బిడ్డ కనకవ్వ కొనసాగడం,కొడుకు బీరప్ప సాయుధ పోరాటంలో ఎన్కౌంటర్లో అమరుడు కావడం వారి త్యాగాలకు నిదర్శనం అన్నారు. అలాంటి కుటుంబం నుండి భాష బోయిన సంతోష్ విద్యార్థి ఉద్యమ నేతగా నేడు కొనసాగడం వారి విప్లవ వారసత్వానికి నిదర్శనమని, కనకవ్వ మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం సాగిన అంతిమయాత్రలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మనుమడు భాష బోయిన సంతోష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మ ణ్, నేదునూరి రాజమౌళి,జక్కు రాజు గౌడ్, ఊట్కూరి రాములు, ఓదెలు, కనకమ్మ కూతుళ్లు, మనుమలు, మనుమరాల్లు,బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అబాకస్ ఛాంపియన్షిప్ పోటీల్లో శ్రీవిజ్ఞాన హైస్కూల్ విద్యార్థినికి మొదటి బహుమతి





ప్రజాపక్షం/నిజామాబాద్ : విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో హైదరాబాద్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ ఛాంపియన్షిప్ పోటీల్లో శ్రీవిజ్ఞాన్ హైస్కూల్ 5వ తరగతి విద్యార్థిని ఆరుట్ల ఆరాధ్య మొదటి బహుమతి సాధించినట్లు పాఠశాల యాజమాన్యం కల్లెడ రాజురెడ్డి తెలిపారు .ఆరాధ్య తర్వాత జరగబోయే నేషణల్ లెవల్ అబాకస్ పోటీలలో పాల్గొనడం జరుగుతుందని విశ్వం ఎడ్యుటెక్ వారి చేతుల మీదుగా మొదటి బహుమతి ప్రశంసాపత్రం అందుకోవటం సంతోషంగా ఉందన్నారు. దీనికి సహకరించిన ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## భీమ్గల్ను దోచుకునే శక్తుల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే



ప్రజాపక్షం/భీమ్గల్ : మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 9వ వార్డులో నిర్వహించిన ఎఇన్నికల ప్రచారం, స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లలో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎన్నికలను అవకాశంగా తీసుకుని మోసపూరిత శక్తులు ప్రజల వద్దకు వస్తున్నాయని, ఒకసారి అవకాశమస్తే పట్టణానికే కాదు ప్రజల ఇళ్లకు దోపిడీ జరిగే ప్రమాదముందని హెచ్చరించారు. భీమ్గల్పై తనకు అపారమైన ప్రేమ ఉందని, ఈ పట్టణాన్ని ఒక సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దాలని కలలు కని వాటిని ఆచరణలో పెట్టానని తెలిపారు. నాకు భీమ్గల్ అంటే ఎనలేని మక్కువ, అలాంటి పట్టణాన్ని బకాసురుల చేతిలో పెట్టి ప్రజలు తప్పు చేయవదన్నారు.

## అశోక్ సాగర్లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో ఉన్న అశోక్ సాగర్ చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. ఆదివారం చెరువులో తేలియాడుతున్న మృతదేహాన్ని చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతురాలికి సుమారు 40నుంచి 50సంవత్సరాల వయ స్సు ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతురాలి వివరాలు ఇంకా తెలియరాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమో దు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతురాలి వివరాలు తెలిసినవారు ఎడపల్లి పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఎస్సై రమ కోరారు.

## మూగజీవి మాతృ రోదన.. కన్న బిడ్డ కోసం కన్నీరుమున్నీరైన ఆవు

ప్రజాపక్షం/ఎడపల్లి: అమ్మ ప్రేమకు భాష అక్కర్లేదు, రూపంతో పని లేదు. అది మనిషైనా మూగజీవమైనా కన్న బిడ్డపై చూపే మమకారం ఒకటేని నిరూపించింది ఒక ఆవు. నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలంలో నాగేపూర్లో జరిగిన ఒక విషాద ఘటన స్థానికుల కల్లను తడిపింది. నాగేపూర్ గ్రామ సమీపంలోని ఆలయాల వద్ద నిత్యం తీరుగాడే ఒక ఆవు దూడను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందింది. అప్పటి వరకు తన కళ్లముందే గెంతులేసిన బిడ్డ విగతజీవిగా పడి ఉండటాన్ని చూసి ఆ తల్లి ఆవు విలవిలలాడిపోయింది. గ్రామస్తులు మానవత్వంతో ట్రాక్టర్లో ఉంచి తీసుకెళ్తుండగా, ఆ దృశ్యం చూసిన వారు చలించిపోయారు.